సాక్షి

పార్వతీపురం మన్యం

శుక్రవారం । 26 । జనవరి । 2024



ఉపయోగించని చెక్కు బుక్‌ల రద్దు

పార్వతీపురం మన్యం జిల్లాలో ఉపయోగించని చెక్కు బుక్‌లను రద్దుచేసినట్టు జిల్లా ట్రెజరీ అధికారి మన్మథరావు తెలిపారు. - IIలో



కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలి - IIలో

కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలని పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అధికారులను ఆదేశించారు.



బ్లడ్ చార్జీలు నిర్ణయించిన కౌన్సిల్

మానవుడి జీవితంలో రక్తం అతిప్రధానమైనది. ఆపద సమయాన అవసరమైన రక్తం అందించే బ్లడ్‌బ్యాంకులలో చార్జీలను స్టేట్ ట్రాన్స్‌ఫ్యూజన్ కౌన్సిల్ నిర్ణయించింది. - IIలో

న్యూస్‌రీల్

బొడ్డగూడ బీఎల్‌ఓకు రాష్ట్రస్థాయి అవార్డు



చందన కుమారి

భామిని: మండలంలోని బొడ్డగూడ బూత్‌లెవెల్ అధికారి పి.చందనకుమారికి ఓటర్ల నమోదులో ఉత్తమ సేవలందించినందుకు జాతీయ ఎన్నికల కమిషన్ రాష్ట్ర స్థాయి అవార్డు ప్రకటించిందని తహసీల్దార్ నీలాపు అప్పారావు గురువారం తెలిపారు. అవార్డును రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అందుకున్నారన్నారు.

పాదయాత్రగా పండాపూర్-పూరి



నడుచుకుంటూ వెళ్తున్న తీర్థయాత్రికులు

సీతంపేట: లోకకళ్యాణార్థం మహారాష్ట్రకు చెందిన ఏడుగురు తీర్థయాత్రికులు వెయ్యి కిలోమీటర్ల మేర దూరంలోని పూరికి పాదయాత్రగా బయలుదేరారు. వీరు గురువారం సీతంపేటకు చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ నెల రోజుల కిందట మహారాష్ట్రలోని పండాపూర్‌లో బయలుదేరామని, పూరికి నడుచుకుంటూ వెళ్తున్నట్టు యాత్రికులు మహజన్‌బాగ్, కురేషిలు తెలిపారు. జగన్నాథుని దర్శనంతో పాదయాత్ర ముగుస్తుందన్నారు. మధ్యలో పలు ఆలయాలను దర్శించుకుంటున్నామన్నారు.

ఓటు ఎంతో విలువైనది



మాట్లాడుతున్న పీఓ కల్పనాకుమారి

సీతంపేట: రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కల్పనా కుమారి పిలుపునిచ్చారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కుల, మత, లింగ బేధం లేకుండా అందరికీ రాజ్యాంగం సమాన ఓటుహక్కు కల్పిస్తోందన్నారు. దేశభవిష్యత్తు యువ ఓటర్ల చేతుల్లోనే ఉందన్నారు. 18 ఏళ్లు నిండిన వారందరూ ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్, విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్‌జండర్లను సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.నరసింహులు, ఎంపీడీఓ గీతాంజలి, ఆర్‌ఐ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

శతశాతం ఫలితాలే లక్ష్యం

- గురుకులాల జిల్లా కన్వీనర్ పద్మజ

వంగర: జిల్లాలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకులాల్లో పదోతరగతి, ఇంటర్మీడియట్‌లో ఈ ఏడాది శతశాతం ఫలితాల సాధనే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు జిల్లా గురుకులాల సమన్వయకర్త తోట పద్మజ అన్నారు. మడ్డువలస డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకులంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, బోధన, అభ్యసన తీరును పరిశీలించారు. మెనూ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని 8 గురుకులాల్లో చదువుతున్న 603 మంది పదోతరగతి విద్యార్థులు, ఇంటర్మీడియట్ ఫస్టియర్ 306 మంది, సెకెండియర్ 344 మంది విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారన్నారు. వీరందరికీ తరగతులు వారీగా ప్రత్యేక చదువు ప్రణాళిక అమలు చేస్తున్నట్టు చెప్పారు.

ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

2024–25 విద్యాసంవత్సరంలో ఐదోతరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా గురుకులాల సమన్వయకర్త తోట పద్మజ తెలిపారు. అన్ని గురుకులాల్లోనూ దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ఫిబ్రవరి 23లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.



పాలకొండ రూరల్: పొదుపుసంఘాల సభ్యులతో కలిసి జగనన్న చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్

అక్కచెల్లెమ్మలకు ఆర్థిక ఆసరా



గుమ్మలక్ష్మీపురంలో జరిగిన వైఎస్సార్ ఆసరా సంబరాల్లో మాట్లాడుతున్న కురుపాం ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

జిల్లాలోని పాలకొండ, గుమ్మలక్ష్మీపురంలో గురువారం నిర్వహించిన వైఎస్సార్ ఆసరా సంబరాలకు పొదుపు సంఘాల మహిళలు పోటెత్తారు. ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతల్లో రుణాలు మాఫీ చేయడంపై సంతోషం వ్యక్తంచేశారు. అక్కచెల్లెమ్మల ఆర్థిక సంక్షేమానికి కృషిచేస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి జేజేలు పలికారు. ఆయన చిత్రపటాలకు క్షీరాభిషేకాలు చేశారు. ప్రాణం ఉన్నంత వరకు జగన్‌వెంటే ఉంటామంటూ నినదించారు. ఆయన కృషివల్లే పేదకుటుంబాలు ఆర్థికోన్నతి చెందుతున్నాయని, పేద పిల్లలకు విద్యావకాశాలు అందివచ్చాయని తెలిపారు. పాలకొండ మార్కెట్ కమిటీ సమీపంలో జరిగిన ఆసరా సంబరాల్లో 10,787 మంది సభ్యులకు నాలుగోవిడత వైఎస్సార్ ఆసరా పథకం కింద మంజూరైన రూ.6.73 కోట్ల ఆసరా నిధుల చెక్కును ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అందజేశారు. గుమ్మలక్ష్మీపురం టీఎస్‌ఆర్ కళింగ వైశ్య కళ్యాణ మండపంలో 6,317 మంది మహిళా సభ్యులకు మంజూరైన రూ.2,15,23,881 కోట్ల చెక్కును ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి అందజేశారు. మహిళలందరూ సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఎన్నికల వేళ మోసపూరిత హామీలిచ్చి లబ్ధిపొందేందుకు చూస్తున్న టీడీపీ నేతలను నమ్మొద్దని హితవుపలికారు.

– పాలకొండరూరల్, గుమ్మలక్ష్మీపురం

మహిళలకు ఆసరా అభయం



నా పేరు బొంతు లలితకుమారి. మాది పాలకొండ మండలం తుమరాడ గ్రామం. శాంతి స్వయంశక్తి సంఘం ద్వారా రూ.85 వేలు బ్యాంక్ లింకేజీ రుణం పొందాను. ఆ మొత్తంతో మోపెడ్ వాహనంపై మహిళలకు అవసరమైన ఫ్యాన్సీ వస్తువులను గ్రామాల్లోకి తీసుకువెళ్లి అమ్ముతూ ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నా. అప్పు చేశానన్న భయం లేకుండా జగనన్న ప్రభుత్వం తీర్చింది. వైఎస్సార్ ఆసరా కింద రూ.18 వేలు మాఫీ అయింది. నా భర్తకు ఆటో మిత్ర, నా బిడ్డలకు అమ్మఒడి వంటి పథకాలు వర్తించాయి. ఆయన చేస్తున్న సహాయానికి కృతజ్ఞతగా రానున్న ఎన్నికల్లో మహిళాలోకం ఓటు రూపంలో రుణం తీర్చుకుంటుంది.



పాలకొండలో నిర్వహించిన ఆసరా సంబరాల్లో పాల్గొన్న సంఘాల సభ్యులు

ఉపాధి కలిగింది



చిత్రంలోని మహిళ పేరు పల్లరిక శైలజ. గుమ్మలక్ష్మీపురం మండలం. వైఎస్సార్ ఆసరా రాకముందు ఎటువంటి ఉపాధి లేదు. గత మూడు విడతలుగా అందిన రూ.46,280కు స్త్రీనిధి నిధులు కలిపి టైలరింగ్, క్లాత్ వ్యాపారం ప్రారంభించారు. నెలకు రూ.15వేలు నుంచి రూ.20వేలు వరకు ఆదాయం సంపాదిస్తోంది. జగన్‌మోహన్‌రెడ్డి దయతో కుటుంబం బాగుపడిందంటూ ఆమె సంతోషం వ్యక్తం చేస్తోంది.



గుమ్మలక్ష్మీపురంలో జరిగిన ఆసరా సంబరాల్లో పాల్గొన్న మహిళలు

ఎన్నికల సమరానికి... సిద్ధం

- 27న భీమిలి నియోజకవర్గంలో సీఎం బహిరంగ సభ
- ఉమ్మడి విజయనగరం జిల్లా వైఎస్సార్‌సీపీ శ్రేణుల సన్నద్ధం
- ప్రతి నియోజకవర్గం నుంచి భారీఎత్తున తరలివెళ్లేందుకు ఏర్పాట్లు

సాక్షి ప్రతినిధి, విజయనగరం:

రాష్ట్రంలో 2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. 2019 ఎన్నికల మాదిరిగానే ఈసారి కూడా క్లీన్‌స్వీప్ చేయాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఉవ్విళ్లూరుతున్నాయి. హామీలన్నీ శతశాతం అమలుచేసిన ఉత్సాహంతో, మానవాభివృద్ధికి పెద్దపీట వేసిన ధైర్యంతో, సంక్షేమ పథకాలను ఐదేళ్లా మడమ తిప్పకుండా అమలుచేసిన ధీమాతో ఎన్నికల బరిలోకి ఉత్సాహంగా దూకుతున్నాయి. సమరానికి 'సిద్ధం' చేయడానికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 27న ఉత్తరాంధ్ర నుంచే అడుగేస్తున్నారు. భీమిలి నియోజకవర్గం నుంచే సమరశంఖం పూరించనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల నుంచి భారీఎత్తున తరలివెళ్లడానికి పార్టీ శ్రేణులు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే పలు కార్యక్రమాలతో నిత్యం ప్రజల్లో ఉన్న వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులను ఇక ఎన్నికల సమరానికి సిద్ధం చేయడానికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రానున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదుచోట్ల ముందస్తు ఎన్నికల ప్రచార సభలను నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది. అందులో భాగంగా ఉత్తరాంధ్రలోని 34 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి విశాఖ జిల్లాలోని భీమిలి నియోజకవర్గంలో బహిరంగ సభను ఈ నెల 27వ తేదీన నిర్వహించనున్నారు. విశాఖపట్టణం–భువనేశ్వర్ జాతీయ రహదారిని ఆనుకొని తగరపువలస మూడు కోవెళ్ల ఎదురుగా ఉన్న విశాలమైన స్థలాన్ని ఇందుకోసం ఎంపిక చేశారు. అక్కడ ఏర్పాట్లను పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లు వై.వి.సుబ్బారెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ, జెడ్పీ చైర్మన్, పార్టీ విజయనగరం జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు.



'సిద్ధం' బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న వై.వి.సుబ్బారెడ్డి, బొత్స సత్యనారాయణ, మజ్జి శ్రీనివాసరావు, తదితరులు

ఇప్పటికే సన్నద్ధత...

భీమిలి బహిరంగ సభకు ప్రతి నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున పార్టీ శ్రేణులు తరలివెళ్లేందుకు ఇప్పటికే సన్నద్ధతపై ఆయా ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో సమావేశాలు ఏర్పాటుచేశారు. వాహనాలు ఏవిధంగా సమకూర్చుకునేదీ, ఎవరెవరూ వెళ్లాలనేదీ ఇప్పటికే దిశానిర్దేశం చేశారు. అన్ని జిల్లాల నుంచి తరలి వస్తున్న దృష్ట్యా ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా ఏవిధంగా, ఏ సమయంలో చేరుకోవాలనేదీ నాయకులకు స్పష్టంగా తెలియజేశారు. ఈ మేరకు విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల వైఎస్సార్‌సీపీ నాయకులు సిద్ధమయ్యారు. బహిరంగ సభను విజయవంతంచేసి ప్రత్యర్థులకు సవాల్ విసరాలనే ఉత్సాహంతో పార్టీ శ్రేణులు తరలిరానున్నారు.

ఉమ్మడి విజయనగరం జిల్లాల నుంచి లక్ష మంది...

తగరపువలస వద్ద జరిగే 'సిద్ధం' బహిరంగ సభకు విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల నుంచి లక్ష మంది పార్టీ క్యాడర్ హాజరవుతారు. ప్రతీ నియోజకవర్గం నుంచి కనీసం పది వేల మంది వరకు తరలిరానున్నారు. దూర ప్రాంతాల వారికి వెయ్యి వరకూ బస్సులు ఏర్పాటు చేశాం. ఎన్నికల సమరశంఖారావంలో భాగంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ క్యాడర్‌కు దిశానిర్దేశం చేయనున్నారు.

– మజ్జి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్, విజయనగరం

భరతమాత వర్ణచిత్రం

గరుగుబిల్లి: దేశభక్తిని ప్రబోధించే జాతీయ జెండాలో భరతమాత వర్ణచిత్రం పలువురిని ఆకట్టుకొంది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని నాగూరుకు చెందిన నఖచిత్రకారుడు పల్ల పరిశినాయుడు వేసిన వర్ణచిత్రం దేశభక్తులను ఆకర్షిస్తోంది.



పక్కాగా వంద రోజుల 'ఉపాధి' ప్రణాళిక

పాలకొండ రూరల్: ఉపాధిహామీ వేతనదారులకు వంద రోజులు పనులు కల్పించేలా సిద్ధం చేసుకున్న ప్రణాళికను క్షేత్రస్థాయిలో అమలుచేయాలని డ్వామా పీడీ కె.రామచంద్రరావు ఆదేశించారు. పాలకొండలోని ఉపాధి కార్యాలయంలో ఏపీఓలు, ఈసీలు, టెక్నికల్ సహాయకులతో గురువారం సమావేశమయ్యారు. రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి ఏపీఓ ఈశ్వరమ్మ మాట్లాడుతూ మండలంలో 32 పంచాయతీల్లో 40 పనులు జరుగుతున్నట్టు వివరించారు. రోజుకు 1629 మంది వేతనదారులు పనుల్లో పాల్గొంటున్నారన్నారు. రోజుకు 5వేల మందికి పనులు కల్పించేలా పనుల ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. పీడీ మాట్లాడుతూ జాబ్‌కార్డు పొందిన ప్రతి కుటుంబానికి శతశాతం పనులు కల్పించాలన్నారు. హార్టికల్చర్ అభివృద్ధిలో భాగంగా మొక్కలు నాటించడం, వాటి వృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం మండలంలోని పనుకువలస వద్ద చేపడుతున్న పంట కాలువల పనులు, హాజరైన వేతనదారుల వివరాలను పరిశీలించారు. ఆయన వెంట ఏపీడీ శ్రీహరి ఉన్నారు.



ఉపాధిహామీ సిబ్బందికి సూచనలు చేస్తున్న డ్వామా పీడీ రామచంద్రరావు

కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ప్రకటన హర్షణీయం

- జిల్లా నాయిబ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షుడు రమేష్

కొత్తవలస: స్వాతంత్ర్య సమరయోధుడు, నాయీ బహ్మణ ముద్దుబిడ్డ బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడం హర్షణీయమని జిల్లా నాయిబ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీసెల్ జనరల్ సెక్రటర్ ఆతవ రమేష్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన అలుపెరగని పోరాటానికి భారత ప్రభుత్వం మంచి గుర్తింపు ఇచ్చిందన్నారు. సంఘం తరఫున కేంద్రప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



ఆతవ రమేష్

ఏజెన్సీలో డిజిటల్ విప్లవం

- గిరిజనులకు అందుబాటులో నెట్ సేవలు
- సెల్ టవర్లను వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

పార్వతీపురం/కురుపాం/జియ్యమ్మవలస: పార్వతీపురం మన్యం జిల్లాలో నిర్మాణం పూర్తయిన మొబైల్ టవర్లను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గురువారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. జియ్యమ్మవలస మండలం పీటీ మండ, కురుపాం మండలం గంగన్నదొరవలస గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ టవర్ల ఏర్పాటులో డిజిటల్ విప్లవం వచ్చి గొప్ప మార్పునకు నాంది పలికిందన్నారు. యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్ ఫండ్(యుఎస్‌ఓఎఫ్) కింద రాష్ట్రంలో నిర్మించిన 400 టవర్లను ప్రారంభించామన్నారు. రూ.3,119 కోట్లతో 2900 టవర్లను నిర్మించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. సిగ్నల్ అందని ప్రాంతం ఉండకూడదన్న ప్రధాన లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.



వర్చువల్ విధానంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మొబైల్ టవర్ల ప్రారంభోత్సవాన్ని తిలకిస్తున్న కలెక్టర్ నిషాంత్‌కుమార్, ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

టవర్ల ఏర్పాటుతో నూతన శకం

జిల్లా కలెక్టర్ నిషాంత్‌కుమార్ మాట్లాడుతూ మొబైల్ టవర్ల ఏర్పాటుతో జిల్లాలో నూతన శకం ప్రారంభమైందన్నారు. జిల్లా వ్యాప్తంగా 4జీ కవరేజీ వస్తుందని తెలిపారు. రిజర్వు ఫారెస్టు ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సిన 60 టవర్లకు అటవీ శాఖ అనుమతులు మంజూరు చేసిందన్నారు. జిల్లాలో 196 టవర్లను ఏర్పాటు జరుగుతుందని, ఇందుకు రూ.200 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు వెల్లడించారు. టవర్ల ఏర్పాటుతో గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న దాదాపు 40 వేల మందికి డిజిటల్ సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. టవర్ల ఏర్పాటు మన్యం ప్రజలకు ఒక వరంగా పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం నుంచి క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది, గ్రామ పౌరుల వరకు నెట్‌వర్క్ కష్టాలు తొలగాయన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చేరవవుతున్నట్టు వెల్లడించారు. గిరిజన ప్రజలు కొండ దిగకుండానే జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి ఫోన్‌ద్వారా తమ సమస్యలు చెప్పగలుగుతున్నారన్నారు. కార్యక్రమంలో పీటీ మండకు చెందిన గిరిజనుడు ఆరిక చలపతిరావు సీఎంతో మాట్లాడుతూ మాకు ఇప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. సెల్ టవర్ల ఏర్పాటుతో ఏజెన్సీలో సిగ్నల్ సమస్యలు తొలగాయని, విద్య, వైద్య సేవలు అందుతున్నాయని, బంధువులతో వీడియో కాల్‌లో మాట్లాడగలుగుతున్నామని, సచివాలయ సేవలు చేరువయ్యాయని తెలిపారు. మీ మేలు మరచిపోలేమంటూ సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి, డీఆర్‌డీఏ పీడీ పి.కిరణ్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యురాలు ఎం.శశికళ, పార్వతీపురం ఐటీడీఏ పీఓ సి.విష్ణుచరణ్, టీపీఎంయూ ఏపీడీ వై.సత్యంనాయుడితో పాటు ఆయా గ్రామాల ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

ఓటు చైతన్యం



జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని పాలకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు గురువారం ఓటుహక్కుపై చైతన్యం కల్పించారు. ఓటు ఆకారంలో ఏర్పడి ఓటు విలువను తెలిపారు. ఓటర్లందరూ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఫైల శంకరావు పిలుపునిచ్చారు.

-పాలకొండ రూరల్

క్లుప్తంగా

28న కేంద్రసాహిత్య అకాడమీ సదస్సు

రాజాం సిటీ: ఈ నెల 28న కేంద్రసాహిత్య అకాడమీ, రాజాం రచయితల వేదిక సంయుక్తంగా స్థానిక పాలకొండ రోడ్డులోని జేజే ఇనోటెల్ వేదికగా సదస్సు నిర్వహించనున్నామని రా.ర.వే నిర్వాహకుడు గార రంగనాథం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అబ్బూరి వరదరాజేశ్వరరావు శతజయంత్యుత్సవాల సందర్భంగా జరగనున్న ఈ కార్యక్రమంలో సాహిత్య అకాడమీ తెలుగువిభాగం కన్వీనర్ సి.మృణాళిని అధ్యక్షతన జరగనున్న తొలి సమావేశంలో తన ప్రసంగం ఉంటుందన్నారు. రెండు మూడు సమావేశాల్లో వరద రాజేశ్వరరావు సాహిత్యంపై సమ్మెట నాగమల్లేశ్వరరావు, అవధానుల మణిబాబు, ఎం.కృష్ణకుమారి, బాల సుధాకర్‌మౌళి, పిల్లా తిరుపతిరావు తదితరులు పత్ర సమర్పణ చేస్తారని వెల్లడించారు. డాక్టర్ ఆల్తి మోహనరావు, ఒమ్మి రమణమూర్తి అధ్యక్షతన జరగనున్న ఈ రెండు సమావేశాల్లో సాహితీ వేత్త డీవీజీ శంకరరావు ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తారన్నారు. సమావేశానికి సాహిత్యాభిమానులు, భాషాభిమానులు, కవులు, రచయితలు, విద్యార్థులు హాజరుకావాలని కోరారు.

సీతంలో డాక్టర్ రెడ్డీస్ క్యాంపస్ ఇంటర్వ్యూలు

విజయనగరం అర్బన్: ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు గాజులరేగలోని సీతం ఇంజినీరింగ్ కళాశాలలో డాక్టర్ రెడ్డీస్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూకు హాజరైన అభ్యర్థులకు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారిని ఇంటర్వ్యూ చేశారు. ఈ ఇంటర్వ్యూకు హాజరైన 500 మందిలో రెండు ప్రక్రియల్లో ప్రతిభ చూపిన 120 మంది ఎస్ఎంటీలుగా నియామక అర్హత సాధించినట్లు రెడ్డీస్ సంస్థ లీడ్ ఎంప్లాయ్ రిలేషన్స్ అధిపతి డి.లక్ష్మీదీపక్, ఎల్అండ్‌డీ మేనేజర్ లక్ష్మీదుర్గ తెలిపారు. ఈ నియామక పరీక్షలో విజయనగరం, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన అభ్యర్థులు పాల్గొన్నారు. సీతం ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ ఎం.శశిభూషణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డీవీరామమూర్తి, కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ అండ్ చీఫ్ సెక్యూరిటీ, ఎస్‌సీసీ విభాగం పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.

139 మొబైల్స్ బాధితులకు అందజేత

విజయనగరం క్రైమ్: జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న 139 మొబైల్స్‌ను ఎస్పీ ఎం.దీపిక ఆదేశాలతో ట్రేస్ చేయగా వాటిని డీఎస్పీ ఆర్.గోవిందరావు తన కార్యాలయంలో బాధితులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్‌సెల్ పోలీసులకు వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా పోయిన మొబైల్స్‌ను ట్రేస్ చేసేందుకు సైబర్‌సెల్ పోలీసులు, సిబ్బంది నిరంతరం చర్యలు చేపడుతున్నారన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ల గురించి ఫిర్యాదుచేసిన కొద్దిరోజుల్లోనే పోగొట్టుకున్న 139 మొబైల్ ఫోన్లను సైబర్ సెల్ పోలీసులు ట్రేస్ చేశారని చెప్పారు. వాటిని బాధితులకు అందజేశామన్నారు. కార్యక్రమంలో సైబర్‌సెల్ ఎస్సైలు ప్రశాంత్ కుమార్, నసీమా బేగం, సైబర్‌సెల్ కానిస్టేబల్స్ వాసుదేవ్, శ్రీనివాసరావు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

40 లీటర్ల సారా పట్టివేత

సీతంపేట: మండలంలోని మర్రిపాడు పంచాయతీ పరిధి రేగులగూడ గ్రామ కొండల్లో 40 లీటర్ల సారాను ఎస్ఈబీ సిబ్బంది పట్టుకున్నారు. అలాగే సారా వండుతున్న బట్టీలపై దాడులు చేసి బెల్లం ఊటలు ధ్వంసం చేసినట్లు ఎస్ఈబీ సిబ్బంది తెలిపారు.

వంగరలో నగదు చోరీ

వంగర: మండల కేంద్రం వంగరలో గురువారం పట్టపగలు చోరీ జరిగింది. గ్రామానికి చెందిన కోరాడ సూరమ్మ ఇంట్లో దాచుకున్న సుమారు రూ.1లక్ష నగదు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు వంగర పోలీసులు తెలిపారు. సూరమ్మ సిమెంట్ పనుల కోసం వెళ్లిన సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లో ప్రవేశించి తన సొమ్మును దొంగిలించారని బాధితురాలు వంగర పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు రాజాం రూరల్ సీఐ ఎస్.శ్రీనివాస్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం క్లూస్‌టీమ్ సంఘటనా స్థలంలో వివరాలు సేకరించింది.

మహిళా పోలీస్‌పై భర్త దాడి

పాలకొండ రూరల్: మండలంలోని వాటపాగు సచివాలయంలో మహిళా పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్న కె.అంజలి, హార్టీకల్చర్ సహాయకుడిగా విధులు నిర్వహిస్తున్న ఎ.యర్రన్న భార్యాభర్తలు. వారిద్దరి మధ్య మనస్పర్థల కారణంగా భార్యపై భర్త ఎర్రన్నాయుడు దాడికి పాల్పడ్డాడు. దీనిపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొద్ది రోజులుగా భార్యాభర్తల మధ్య కొనసాగుతున్న మాటలయుద్ధం గురువారానికి చినికి చినికి ఘర్షణకు దారితీసింది. ఈ క్రమంలో సచివాలయంలో ఉన్న అంజలిని ఆమె భర్త ఎత్తి కింద పడేయడంతో తలకు తీవ్ర గాయమైంది. దీంతో స్పందించిన సహచర ఉద్యోగులు 108 వాహనంలో బాధితురాలిని ఏరియా ఆస్పత్రికి తరలించగా వైద్యులు తలపై కుట్లు వేశారు. ఫిర్యాదు మేరకు ఎస్సై ఎన్.ప్రశాంత్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹120	₹210	₹220

ప్రతిభకు ప్రశంసలు

- గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి
- అవార్డులకు జిల్లా అధికారుల ఎంపిక



విద్యుత్ కాంతులతో ముస్తాబైన కలెక్టరేట్

పార్వతీపురంటౌన్: గణతంత్ర దినోత్సవానికి పార్వతీపురం మన్యం జిల్లా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలోని వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులకు అవార్డులు లభించనున్నాయి. 75వ గణతంత్రదినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం ఈ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. కలెక్టర్ నిషాంత్‌కుమార్ చేతుల మీదుగా పలువురు జిల్లా అధికారులు ప్రశంసాపత్రాలను అందుకోనున్నారు. ఔ

అవార్డులకు ఎంపికైన అధికారులు వీరే..

జీఏపీ ప్రసూన (జిల్లా అటవీశాఖాధికారి), కె.హేమలత (ఆర్డీఓ), కె రాబర్ట్‌పాల్ (జిల్లా వ్యవసాయ శాఖాధికారి), కె.శ్రీనుబాబు (జిల్లా అగ్నిమాపక అధికారి), కె.సత్యనారాయణ రెడ్డి (జిల్లా సూక్ష్మ నీటిపారుదల శాఖాధికారి), జేవీఎల్ఎన్ మూర్తి (లీడ్‌బ్యాంక్ మేనేజర్), ఎం.డి నాయక్ (సివిల్ సప్‌లైస్ జిల్లా మేనేజర్), ఆర్. శివప్రసాద్ (జిల్లా సివిల్ సప్‌లైస్ అధికారి), కె. రామచంద్రరావు (డ్వామా పీడీ), వై. సత్యంనాయుడు (ఏపీడీ డీఆర్‌డీఏ), వి. తిరుపతయ్య (జిల్లా మత్స్యశాఖాధికారి), ఆర్.అప్పలనాయుడు (ఈఈ నీటి పారుదలశాఖ), బి.జగన్నాథరావు (డీఎంహెచ్‌ఓ), డాక్టర్ బి.వాగ్దేవి(డీసీహెచ్ఎస్), డాక్టర్ జగన్‌మోహన్‌రావు(డీఎంఓ), ఎంవీఆర్ కృష్ణాజీ (జిల్లా పంచాయతీరాజ్ అధికారి), బి.సత్యనారాయణ (జిల్లా పంచాయతీ అధికారి), వీవీ గోపాల కృష్ణ (డీఎల్‌డీఓ), సి.మధుబాబు (జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి), వేణుగోపాల రావు (ఈఈ ఆర్‌అండ్‌బీ), ఒ.ప్రభాకరరావు (ఈఈ ఆర్‌డబ్ల్యూఎస్), ఎన్.ప్రేమ్ కుమార్ (డీఈఓ), ఎం.డి గయాజుద్దీన్ (జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి), యు. సాయికుమార్ (జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి), ఎస్. వెంకటేశ్వరరావు (డీఎస్‌డీఓ), సి.మల్లికార్జున రెడ్డి (జిల్లా రవాణాశాఖాధికారి), శశికుమార్ (మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్), టీవీఎస్ సుధాకర్ (జిల్లా ప్రజా రవాణా అధికారి), కె. కవిత (అసిస్టెంట్ డైరెక్టర్ దివ్యాంగ సాధికారత)

కలెక్టరేట్ సిబ్బంది

ఆర్. ఉమామహేశ్వరరావు, డి.రవి, జి.శ్రీరామ్మూర్తి, కె.చంద్రమౌళి, జి. శ్రీనివాసరావు, ఎం.మంజూష, బి.మనోజ్ కుమార్, ఎం. హైమవతి, కె.కార్తీక్, ఎ.ఉమామహేశ్వరరావు, పి. కామరాజు, రెడ్డి మనోజ్, టి. రామారావు, జి.నవీన్, జి.నరేంద్ర ప్రసాద్

రెవెన్యూ సిబ్బంది

తహసీల్దార్‌లు సీహెచ్ సత్యనారాయణ, డీవీవీ సీతారామయ్య, ఎన్.శివన్నారాయణ, ఆర్. బాల మురళీకృష్ణ, వీవీ వెంకటరమణ(కంప్యూటర్ ఆపరేటర్), వీఆర్‌ఓలు జి.వెంకటరమణ, వి.అలివేలు, పి.మహేంద్ర, వి.రవిరాజు, ఎస్. లక్ష్మి, వీఆర్ఏలు ఎం.జగన్నాథం, బి.దిలీప్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్లు టి.సంధ్యారాణి, కె. దామోదర్, పి.పృథ్వీసేన, బి.కిరణ్, పి. రాధాకృష్ణ పట్నాయక్, వి.మీనాక్షి, టి.కృష్ణసాయి, ఎన్.లక్ష్మణ్, , పీఎస్ఎల్ కుమార్, జి. శ్రీనివాసరావు, జి. హేమలత, వి.గణేష్ కుమార్, బి.నాగరాజు, పి.తిరుమలరావు, ఎం. జగదీశ్వరరావు, ఎ.మంగమ్మ, పి.ఎర్రయ్య,

జుడీషియల్: కె.శంకరరావు (పీపీ), బి.సత్యనారాయణ (ఏజీపీ) పోలీసు సిబ్బంది. ఎన్.గణపతిరావు, పి.సంజీవు, టి.నందనకుమార్, ఎస్.రవి, వైడీ దొర, వి.రామకృష్ణ, సీహెచ్ లలిత, వి.శ్రీలక్ష్మి, ఎస్. ధనుంజయరావు, ఎన్. నీలంతం, ఎం.వెంకటరమణ, వై. రామరాజు, టి. తిరుపతిరావు, జి.రామకృష్ణ, ఎం.అప్పన్న, జి.కిశోర్ కుమార్, వి. బంగార్రాజు, ఆర్. రామ్మోహనరావు, ఎస్.శ్రీనివాసరావు, ఎస్. విజయకుమార్, ఎ.చిన్నయ్య, ఎ.ఉమామహేశ్వర రావు, ఎం.సురేష్, బి.రాజారావు, సీహెచ్ చిరంజీవరావు, పి. శ్రీనివాసరావు, పి. ఉమామహేశ్వరరావు, కె.ఉమామహేశ్వరరావు, ఎం.కృష్ణమూర్తి. ఎస్ఈబీ, కె. శ్రీనివాసరావు, డి.సూర్యనారాయణ, కె.సింహాచలం, పి. ఉదయభాస్కర్, ఎం. హరికృష్ణ, ఈవీజీ నాయుడు, ఎం. క్రాంతికుమార్, కె. అప్పలరాజు, కె. కృష్ణమూర్తి, ఎం. సత్యనారాయణ, వి.మురళీమోహనరావు, పి.సూర్యకుమారి, ఎం. కుసుమకుమారి, ఎన్.హర్షవర్ధన్, కె.శ్రీరాములు, ఈశ్వరరావు, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డేటా ఎంట్రీ ఆపరేటర్ డి.శివరాం,, ఎం.సింహాచలం, డిప్యూటీ జైలర్, ఎస్.జగదీశ్వరరావు జైలు వార్డర్.

అటవీశాఖ: కె.మణికంఠేష్, ఎ.లక్ష్మణరావు నాయుడు, ఎస్.పుష్పలత, కె. దాలినాయుడు, కె.నీలవేణి, పి.తిరుమలరావు, ఎస్. రామారావు, ఎం. సుమ

అగ్నిమాపక శాఖ: ఎం.భగవాన్‌రావు, అబ్దుల్ బాబా, ఎం.నాగరాజు, ఏపీఎస్ఆర్టీసీ ఎస్ఎస్ రాములు, కేకే రావు, డి.దేముడు, బి.యేసు, ఎన్‌జే రావు, ఎస్.సుధాకర్

జిల్లా పరిషత్: షేక్ మహ్మద్‌జావేద్, ఎస్.సాల్మన్ రాజు, కె.గీతాంజలి, పి.లక్ష్మీకాంత్, పి.శ్రీనివాస రావు, ఎంపీడీఓ, ఎంఎల్ఎన్ ప్రసాద్, ఏఓ, వి.కన్నంనాయుడు, ఎస్‌ఏ, కె. రామన్న (జేఏ)

ఐటీడీఏ పార్వతీపురం: కె.మణిభూషణరావు, జి.తిరుపతిరావు, జి.రాజు, ఎం. సత్యనారాయణ

ఐటీడీఏ సీతంపేట: ఎస్.వెంకట గణేష్, టి.ఆదినారాయణమూర్తి, బి.కామేశ్వరరావు

ఐఅండ్‌పీఆర్: పి.గణపతిరావు, పి.ప్రసాద్

ఏపీఈపీడీసీఎల్ డీఈఈ కె.వెంకటరత్నం

సివిల్ సప్‌లైస్: వై.కిరణ్‌కుమార్, డి. తేజారాం, జీఎల్ ప్రశాంతి, ఎ.చంద్రశేఖర్

సర్వే డిపార్ట్‌మెంట్: టి.రామ్మోహన్, జి.హనుమంతరావు, ఆర్. వెంకటరత్నం, ఎం. రాజేష్, డి.సునీల్ గుప్తా, బి.సత్యనారాయణ, ఎస్.సురేష్, జి. భానుప్రసాద్, ఎన్.శివ, ఎం.కిరణ్, కె.సురేష్, ఎ.మాధురి, కేఎస్‌డీఎస్ సన్యాసిరావు, కె.అంబికాలమ్మ, కె.ఎస్ఎల్ మంగేశ్వరి, ఎం. లక్ష్మణరావు, ఎం.లక్ష్మి

స్టాటస్టిక్స్: కేబీ రామానుజాచార్యుల, కె.జయప్రకాశ్, కె.విజయరావు

'మెప్మా: ఎస్.శశిభూషణ్

మున్సిపల్‌శాఖ: జె.రామప్పలనాయుడు, ఆలూరు సుధారాణి, ఎ.శివప్రసాద్, నల్ల శివ, సీదరపు వరహాలు, కె.రామగోపాల్, జె.శివగౌరి, కె.షణ్ముఖరావు

డైరెక్టర్ ఆఫ్ సెకెండరీ హెల్త్: డాక్టర్ కె.హరిజగన్, డాక్టర్ ఎం.సంధ్య, బి.కమల, బి.మాధురి, కె. కిశోర్, వి.ప్రేమకుమారి, ఎన్.ప్రమీల, వీసీహెచ్ కోటనాయక్, ఎస్‌వీ శ్రీకాంత్, పి.స్వాతి, పి.అయ్యప్ప, టి.రాములు, డాక్టర్ ఎ.ఉష డాక్టర్ ఎల్. గోపాలరావు, డాక్టర్ సత్యసుధీర్, డాక్టర్ కె.సందీప్, డా.జి. త్రివేణి , డాక్టర్ ఆర్.రమ్య

వైద్యారోగ్యశాఖ: డాక్టర్లు కె.రవి, కె.చిత్ర, ఎస్.నీలవేణి ఒ.,సాయికిరణ్, టి. జగన్‌మోహన్‌రావు, ఎం.వినోద్, కమలనాథ్, డాక్టర్ క్రాంతి కిరణ్మయి, జి.తిరుపతిరావు, సీహెచ్ ఉదయకుమారి, బి.సన్యాసిఅప్పారావు, యు.మురళి, డి.సోమేశ్వరి, వి.సంతోష్‌రూప, టి. నారాయణమ్మ, ఎం.భాగ్యలక్ష్మి, ఎం.సరస్వతి, ఎన్.శ్యామలరావు, సీహెచ్ సూర్యనారాయణ రాజు, ఎస్.ఉదయకుమార్, ఎస్. ప్రసాదరావు, కె. దుర్గాప్రసాద్, ఎస్.నారాయణరావు, వి.సన్యాసిరావు, డాక్టర్ ఎ. శ్యామ్‌కుమార్,

తోటపల్లి ప్రాజెక్టు: పి.శ్రీనివాసరావు, వై. శ్రీనివాస రావు

అత్యవసర సర్వీసుల సిబ్బంది: బి. శ్రీనివాసరావు, ఎస్.చంద్రశేఖర్, సీహెచ్ ప్రసాదరావు, ఎ. స్వామినాయుడు, వి.వాసు, గేదెల అప్పలనాయుడు

ఐసీడీఎస్: బి.అనంతలక్ష్మి, వి.సంధ్యారాణి, ఎం.వెంకట్రావు, బి. సత్యవతి

వ్యవసాయశాఖ: పి.శ్రీదేవి, టి.జోత్స్న, పి.అచ్యుతరావు, ఆర్.ప్రియాంక, వై. సంధ్యారాణి, ఎస్.రమణారావు

సోషల్ వెల్ఫేర్: పి.శశిభూషణరావు, కె. కూర్మమ్మ, డి.నీలాద్రిరావు, ఎన్. చక్రపాణి

ఆహార భద్రత: ఎన్.లక్ష్మి

డ్రగ్ కంట్రోల్: ఆశా సాహిక్

రవాణా శాఖ: జి.సత్యనారాయణ, జీఎస్ఎస్ఆర్‌కే కుమార్, శ్రీనివాసరావు, కె. నాగరాజు

మత్స్యశాఖ: ఎన్.వినీత, డి.కృష్ణమూర్తి,

స్పోర్ట్స్ అథారిటీ: కె.గణేష్, బి ఈశ్వరరావు, కోచ్, డీటీ గాంధీ

ఎస్సీ కార్పొరేషన్: సీహెచ్ రాధాకుమారి

స్కిల్ డెవలప్‌మెంట్: బి.శ్రీనివాసరావు, ఆర్.అశ్విని కుమారి, పి. జగ్గునాయుడు, డి.ప్రవల్లిక

ఆర్‌డబ్ల్యూఎస్: పి.వనజాక్షి

హార్టికల్చర్: జి.వెంకటలక్ష్మి, కె.భాస్కరరావు

డిసేబుల్డ్ వెల్ఫేర్: పీవీ రమణమూర్తి

కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్: జి.రామకృష్ణ, టీజీ సుధీర్ కుమార్, పి.వేణుగోపాలరావు

మైక్రో ఇరిగేషన్: ఎన్. కేశవరావు

వాటర్ సోర్సు: బి.శంకరరావు, ఎన్.పకీరు

మార్కెటింగ్: వి.సతీష్ కుమార్

ఆరోగ్యశ్రీ: డి.రాంబాబు

గ్రౌండ్ వాటర్: జి. రామారావు, ఇ. శ్రీదేవి

విద్యాశాఖ: ఎన్.మధు కిశోర్, కె.రామారావు, వి. కిరణ్‌కుమార్, పి.దామోదరరావు, కె. కృష్ణాజీరావు, టి. మల్లికార్జునరావు, ఎ. సురేష్, సి.ఉమాశంకర్, జె. క్రాంతికుమార్, వి.శ్రీరాములు గురుకులం, ఎ.అశోక్

ఆర్‌అండ్‌బీ: బి. రాజేంద్ర కుమార్, జె.జగన్‌మోహన్‌రావు, టి. రఘురాం కృష్ణ

బీసీ వెల్ఫేర్: పి.సన్యాసిరావు, టి. వెంకటేష్, జి. నాగేశ్వరరావు

సెరీకల్చర్: ఎం.సుభద్రమ్మ

పంచాయతీరాజ్: ఎం.రత్నకుమార్, కె.తవిటిరాజు, ఎస్. మురళీధరరావు, హెచ్ భవాని శంకర్, ఎస్.ధర్మేంద్ర, బి.లక్ష్మీమిత్ర

జీఎస్‌డబ్ల్యూఎస్: పి.ప్రహ్లాద్ కుమార్, కె.వెంకటలక్ష్మి

బ్యాంకింగ్: జి. గోపాలకృష్ణ పీడీవీవీఎస్ కృష్ణబాబు, అమన్‌కుమార్ గుప్తా, కె.మౌళిక, జి.హరీష్‌కుమార్, తాడ్డి అశోక్, కె.జానకి, సీహెచ్ రవికుమార్

ట్రెజరీ: పి.కిశోర్ రాజు, జి. శంకరరావు

పరిశ్రమల శాఖ: పి. సీతారాం

డీఆర్‌డీఏ: కె.సతీష్, కె. హేమలత, బి. శివున్నాయుడు, కె. లతశ్రీ

డ్వామా: జి. నాగలక్ష్మి, డి.శివరాం కృష్ణ-ఏపీసీ, బి.కృష్ణప్రసాద్, జి. పద్మ, బి.భానుచంద్ర, బి.తిరుపతిరావు, పి.పాండు రంగారావు, టి. తిరుపతిరరావు, కె.లక్ష్మీనారాయణ, ఎస్.మురళి, ఎస్. దుర్గారావు, జి చంద్రశేఖర్, ఎన్.కుమార్‌ప్రసాద్

పశుసంవర్ధకశాఖ: కె.ప్రసాద్, బి.శ్రీనివాసరావు, సన్యాసినాయుడు, ఆర్‌జీజే శంకరరావు, ఎంవీరమణ, కె.ప్రభాకరరావు

ఏపీ టిడ్కో: ఆర్. శశిధర్, డి.ప్రవీణ్, ఎం.స్వాతి

కమర్షియల్ ట్యాక్స్: బి.ద్రోణాచార్యులు, ఆర్ వీఎస్ఎస్ నగేష్, డి.తిరుపతిరావు

హౌసింగ్: సీహెచ్ జానకిరామ్, డి.తౌరీశ్వరరావు-ఎన్‌టీడబ్ల్యూఐ

ఏపీఈడబ్ల్యూఐడీసీ: జి.నారాయణస్వామి, వై.జగ్గారావు

హ్యాండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్: ఎన్ వెంకటరమణ

ఎలక్షన్ సెల్: ఆర్. వెంకటమహేష్

అచార్య ఎన్‌జీరంగా యూనివర్సిటీ: డాక్టర్లు ఎస్.శ్రీనివాసరాజు, అమృతావీణ, ఎస్.స్వాతి, అను, ఎం.అనిత వివారిణి, వై.ఉమాజ్యోతి

ట్రైబల్ వెల్ఫేర్: బి.సురేష్ కుమార్, ఎం.అప్పలరాజు

ఏకలవ్య 'ఇరిగేషన్ సోర్సు: ఎ. అప్పలసూర్యనారాయణ

రిజిస్ట్రేషన్: టి.రమేష్, సీహెచ్ ఉమామహేశ్వరరావు

ఇంటెలిజెన్స్: ఎల్. చిన్నారావు, టి. అప్పలనాయుడు

కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలి

- నేరసమీక్ష సమావేశంలో ఎస్పీ విక్రాంత్ పాటిల్



పాల్గొన్న అధికారులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

పార్వతీపురంటౌన్: కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలని పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. ఈ మేరకు గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్‌స్టేషన్‌లో నమోదైన గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసులను సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రత్యేక కార్యచరణతో కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. గంజాయి, సారా రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించాలని చెప్పారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని, ఓపెన్ డ్రింకింగ్, డ్రంకన్ డ్రైవ్ విధిగా నిర్వహించాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేస్తూ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కోర్టుల్లో ట్రయల్‌కు వచ్చిన కేసులను స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్‌డివిజన్ పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు మార్కెటింగ్ చేసుకుంటూ ఉండాలని చెప్పారు. కోర్టు వాయిదాలకు సాక్షులు సక్రమంగా హాజరవుతున్నారా లేదా, వారిని ఎవరైనా ప్రలోభాలకు గురిచేస్తున్నారా? అన్న సమాచారాన్ని కోర్టు కానిస్టేబుల్ ద్వారా తెలుసుకుని సాక్షులు నిర్భయంగా జరిగిన వాస్తవాన్ని న్యాయమూర్తి ఎదుట ధైర్యంగా చెప్పేవిధంగా తర్ఫీదు ఇవ్వాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలి

రోడ్డు ప్రమాదాల మీద సమీక్ష నిర్వహించిన ఎస్పీ విక్రాంత్‌పాటిల్ తగు నిర్దేశాలు జారీచేశారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన తరువాత ఫారం -1,5,7 లను నింపి సంబంధిత పత్రాలను జతచేసి ఐరాడ్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టి రోడ్డు భద్రత నియమాలపై వినూత్న రీతిలో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.

'సైబర్ నేరాలపై అవగాహన చేపట్టాలి

సైబర్ నేరాలపై దృష్టిసారించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను సూచించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు,. ముఖ్యంగా మహిళలు, విద్యార్థులకు సైబర్ నేరాల గురించి విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టేలా కార్యాచరణ రూపొందించాలన్నారు.

ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసాపత్రాలు

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. పాలకొండ సీఐ ఎం. చంద్రమౌళి, ఎల్విన్‌పేట సీఐ సత్యనారాయణ, కురుపాం ఎస్సై షణ్ముఖరావు, సీతానగరం ఎస్సై రాజేష్, సాలూరు టౌన్ పీసీ జి. చంద్రశేఖర్‌లు విధి నిర్వహణలో ప్రతిభ కనబరచడంతో వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ డాక్టర్ ఒ. దిలీప్ కిరణ్, దిశ డీఎస్పీ ఎస్ఆర్ హర్షిత, పాలకొండ సబ్‌డివిజన్ డీఎస్పీ జీవీ కృష్ణారావు, ఎస్సీ,ఎస్టీ సెల్ డీఎస్పీ మురళీధర్, ట్రైనీ డీఎస్పీ ఎస్.ఎం.డి అజీజ్, ఏఆర్ డీఎస్పీ శేషాద్రి, ఎస్బీ సీఐ లక్ష్మణరావు, డీసీఆర్‌బీ సీఐ వాసునాయుడు, ఏఆర్ ఆర్ఐ శ్రీరాములు, జిల్లా సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

కోర్టులోనే కుప్పకూలిన సీనియర్ న్యాయవాది



కొణిశి ఆదిబాబు (ఫైల్)

సాక్షి ప్రతినిధి, విజయనగరం: సీనియర్ న్యాయవాది కొణిశి ఆదిబాబు(62) కోర్టులోనే కుప్పకూలి మృతిచెందారు. ఎప్పటిలాగే కోర్టు విధులకు హాజరైన ఆయన న్యాయవాద సంఘం భవనంలో కుర్చీలో కూర్చుని కుప్పకూలిపోయారు. ఈ విషయం గమనించిన సహచర న్యాయవాదులు ఆస్పత్రికి తరలించినా అప్పటికే ఆయన మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. స్థానిక వీటీ అగ్రహారంలోని బీసీ కాలనీకి చెందిన కొణిశి ఆదిబాబు స్థానిక మహరాజా లా కళాశాలలో న్యాయ విద్యను అభ్యసించి 1994లో న్యాయవాద వృత్తి చేపట్టారు. అందరితో చనువుగా ఉంటూ సీనియర్, జూనియర్ల అభిమానాన్ని ఆయన చూరగొన్నారు. ఆయన ఆకస్మిక మృతి వార్త తెలుసుకున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కల్యాణ్ చక్రవర్తి ,అదనపు న్యాయమూర్తి షేక్‌సికిందర్ బాషా హుటాహుటిన ఆస్పత్రికి చేరుకుని వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆయన మృతిపట్ల తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. న్యాయవాద సంఘం అధ్యక్షుడు చొక్కాపు దాము, కార్యదర్శి వి.జి.సంతోష్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెల్లాన రవి ఆదిబాబు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆదిబాబు మృతి సంఘానికి తీరనిలోటు అని, ఆయన అందరివాడని అభివర్ణించారు. ఆదిబాబుకు భార్య, అబ్బాయి శ్రావణ్‌కుమార్ ఉన్నారు. కుమారుడు శ్రావణ్ స్థానిక లా కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు.

ఉపాధి కోర్సుల్లో ఉచిత శిక్షణ

విజయనగరం అర్బన్: ఉమ్మడి విజయనగరం జిల్లా నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించేందుకు ఉచిత శిక్షణ తరగతులను స్థానిక మహిళా ప్రాంగణంలోని స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ వసతి గృహంలో నిర్వహిస్తామని సంస్థ డైరెక్టర్ జీబీవీరమణ తెలిపారు. యువకులకు టూ వీలర్ మెకానిజం కోర్సులో ఈ నెల 4వ తేదీ నుంచి ఉచిత శిక్షణ ఉంటుందని, వసతి, భోజన సౌకర్యాలను ఉచితంగా కల్పించే ఈ కోర్సులకు తెల్లకార్డుదారులు, 45 ఏళ్లలోపు ఉన్న గ్రామీణ ప్రాంత యువకులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 31వ తేదీ లోపు దరఖాస్తులను తమ కార్యాలయానికి పంపాలని కోరారు. పూర్తి వివరాల కోసం ఫోన్ 9959521662, 9985787820 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఉపయోగించని చెక్కుబుక్‌లు రద్దు



చెక్కుబుక్‌లను ధ్వంసం చేస్తున్న అధికారులు

పార్వతీపురంటౌన్: ఉపయోగించని చెక్కుబుక్‌లను రద్దు చేసినట్లు పార్వతీపురం మన్యం జిల్లా ట్రెజరీ అధికారి మన్మధరావు తెలిపారు. 2018 ఏప్రిల్‌కు ముందు చెక్కుబుక్‌లు ట్రెజరీలో అందుబాటులో ఉండేవని, 2018 ఏప్రిల్ నుంచి సీఎఫ్ఎంఎస్ విధానం అందుబాటులోకి వచ్చిన తరువాత చెక్కుబుక్‌లు, వాటికి సంబంధించిన వస్తువులు ప్రస్తుతం ఉపయోగించడం లేదని తెలిపారు. అటువంటి వాటిని జిల్లాస్థాయి కమిటీ వేసి రద్దుచేయాలని ప్రభుత్వం ఆదేశించిం, ఈ కమిటీకి చైర్మన్‌గా కలెక్టర్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు. అందువల్ల 2018 ఏప్రిల్‌కు ముందు ఉపయోగించని, పనికిరాని చెక్కుబుక్‌లు, పాత సామగ్రిని జాయింట్ కలెక్టర్ గోవిందరావు ఆధ్వర్యంలో గురువారం రద్దుచేసి చెక్కుబుక్‌లను కాల్చివేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ ఆర్.ఉమామహేశ్వరరావు, అసిస్టెంట్ ట్రెజరీ అధికారి శ్రీనివాసరావు, పార్వతీపురం, కురుపాం, పాలకొండ, సాలూరు సబ్‌ట్రెజరీల అధికారులు పాల్గొన్నారు.

1050 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

రామభద్రపురం: మండలంలోని రావివలస పంచాయతీ కొండగుడ్డివలస శివారులో ఎస్సై జ్ఞానప్రసాద్ సిబ్బందితో కలిసి సారా బట్టీలపై గురువారం దాడులు చేసి 1050 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కొండగుడ్డివలస పరిసరాలలో సారాతయారవుతోంద న్న సమాచారం మేరకు దాడులు చేశామన్నారు.

వంద మద్యం బాటిల్స్ సీజ్

కొత్తవలస: మండలంలోని చిన్నిపాలెం గ్రామంలో మద్యం బెల్టుషాపుపై సీఐ వి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు గురువారం సాయత్రం దాడి చేశారు. గ్రామంలో మద్యం అమ్మకాలు చేస్తున్న టి.సత్యవతిని అదుపులోకి తీసుకుని వంద మద్యం బాటిల్స్ సీజ్ చేసి కేసు నమోదు చేశారు. కొత్తవలస మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా రిమాండ్ విధించారు.

బ్లడ్ చార్జీలు నిర్ణయించిన కౌన్సిల్

- ప్రభుత్వ బ్లడ్ బ్యాంకులో తక్కువ చార్జీలు



ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్‌లో యూజర్ చార్జీల బ్యానర్



రజిత, జిల్లా ఔషధ నియంత్రణ శాఖ సహాయ సంచాలకురాలు

విజయనగరం ఫోర్ట్: మానవుడి జీవితంలో రక్తం అతిప్రధానమైనది. రక్తప్రసరణ సక్రమంగా జరిగితేనే ఆరోగ్యంగా జీవిస్తాడు. రక్తప్రసరణ సక్రమంగా జరగకపోతే అనారోగ్యం బారిన పడతారు. ఆపదలో ఉన్న వారికి హోల్‌బ్లడ్, ప్యాకెట్ సెల్స్, ప్లాస్మా, ప్లేట్‌లెట్స్‌లలో ఏది అవసరమో వైద్యుడు సూచన మేరకు అది ఎక్కిస్తారు. ప్రభుత్వం ఈసేవలను ప్రభుత్వ సర్వజన ఆస్పత్రుల్లో అందుబాటులోకి తెచ్చింది. రక్తపరీక్షలు చేయడానికి అవసరమైన కిట్ల కొనుగోలు నిమిత్తం యూజర్ చార్జీలను వసూలు చేస్తారు. ప్రభుత్వ బ్లడ్ బ్యాంకుల్లో ఒకవిధంగా ప్రైవేటు బ్లడ్ బ్యాంకుల్లో మరోవిధంగా యూజర్ చార్జీలు వసూలు చేస్తారు. యూజర్ చార్జీలను స్టేట్ బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ కౌన్సిల్ నిర్ణయిస్తుంది. ఇటీవల ఈ కౌన్సిల్ యూజర్ చార్జీలను నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ బ్లడ్ బ్యాంకుల్లో అయితే హోల్ బ్లడ్‌కు రూ.1100, ప్యాకెట్ సెల్‌కు రూ.1100, ప్లాస్మాకు రూ.300, ప్లేట్‌లెట్స్‌కు రూ.300గా ధర నిర్ణయించారు. ప్రైవేట్ బ్లడ్‌బ్యాంక్‌కు సంబంధించి హోల్ బ్లడ్‌కు రూ.1550, ప్యాకెట్ సెల్‌కు రూ.1550, ప్లేట్‌లెట్స్ రూ.400, ప్లాస్మాకు రూ.400గా ధర నిర్ణయించారు. ఈచార్జీలకు అదనంగా తీసుకోకూడదు. అయితే ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్‌లో హోల్ బ్లడ్‌కు రూ. 800, ప్యాకెట్ సెల్‌కు రూ. 800, ప్లేట్ లెట్స్‌కు రూ.200, ప్లాస్మాకు రూ. 300 వసూలు చేస్తున్నారని జిల్లా ఔషధ నియంత్రణ శాఖ సహాయ సంచాలకురాలు రజిత తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స పొందే రోగులకు ఎటువంటి యూజర్ చార్జీలు వసూలు చేయరని స్పష్టం చేశారు.